తెలుగు సారస్వత సాంస్కృతిక సంఘము

Telugu Literary And Cultural Association

# కొన్ని నిజాలు

*Mohan Vallabhajoshyula*

గొడుగు పట్టేవాడున్న, వాడేమి గొప్ప
గోచిపాతొడ్డైన వేమన్న కన్న
గొప్పింటి వారైన అదేటి మెప్ప
నిప్పంటి మనసున్న కదేటి వప్ప

పామఱుల సొత్తునపహరించి సుఖించు పాలకుల కన్న

అభిమానమునటుంచి బ్రతుకు బిచ్చగాడు మేలు
మగనిఱీతుల లెఖ్ఖించక ధనఖ్యాతుల కాశించు మహిళ కన్న

ఒళ్ళమ్ముకొనైన పిల్లలపోషించనెంచు పతితమేలు

పామునందు విషము ప్రాణమ్ము దీయగవచ్చు
పైనున్న మణి దోడ్పడు తిఱిగి ప్రాణమ్ము పోయంగ

మనసులోని మలినము కల్గించు కడదాక మనకు వ్యధ
వెనుక సొద విన్నంతపోవు మనము వేఱన్న భ్రాంతి

శుద్ధమౌను బుద్ధి భ్రమనిష్క్రమించగనే
పొందెదెము శాంతి మఱియు విశ్రాంతి గూడ

ధన ధాన్యములు దండిగ నుండనీ
అనుదినము దీక్షగా ధ్యాన్నమ్ము చేయనీ
దానధర్మములు విఱివిగా జరపనీ
ప్రాణులన్నిటి సమానత గుర్తించ నెడల
మనసార అందఱి శాంతిసుఖమ్ములు కోఱని యెడల
రానీడు మనకు శాంతి, పోలేము ప్రశాంతముగ

మనిషి మనుగడ, జీవితం ప్రత్యేకం కాదు
మానవాళితోనె కాక పూర్తి జీవనవాహినితో
అనుక్షణం ఆధారపడివుంటుంది ఆఖఱివరకు

రాజాధిరాజైన రాయిపై నిదురించు నిఱుపేద యైన
నిజముగకోటి వత్తురిడకు ఆయాఅనుభవములకై.
సజీవులుగా గోచఱించు వారు, మృతులని మనమనుకొన్న వారు

ఋజువు చేయలేక పోయినా అందరూ, అన్నీ జీవాత్మల తాత్కాలిక స్వరూపాలే
నిజముగ లేవు చావుబ్రతుకులన్నవి మనకు దోచు స్థితి బేధభావములు తప్ప.

ప్రజారంజకుని తేజమున్నంత గాంతుమీలోక మీఱీతి
తేజముడిగిన బోవు నాజ్ఞాన మంతలోనె
నిజముగ లేవు చావు బ్రతుకు లన్నవి నన్నియు నమఱములే
సృష్టియనగ వేరేమి లేదు మనుషుల ధృష్టిగాని
ఋషుల కదేల బాధ బ్రతుక, స్వరూప మెఱుగలేని వాఱలకు గాని

వత్తుమిటకు ఱిక్తహస్తముల
పోతుమిటనుండి వస్త్రమైనలేక
చేతుమీరెంటి నడుమ అట్టహాసములెన్నో
సొంతమనుకొందు మున్న సంసార ధన, సిఱి సంపాదనలన్నియు

పాత్రలెన్నో నొకడు ఘనముగ పలుమాఱ్లువేసిన
వాటి సొత్తు, సంపద, కీర్తులు వాని స్వార్జితము కానటుల
పాత్రొచితమౌ పఱివార సౌకర్యములు లభించునేమొ గాని
సొంతముకావవేవీ, రావు వెంట వాని పేరు ప్రఖ్యాతులైన.

నిధినిక్షేపములు నిండుగ గల్గిన
విధివీక్షణముల గూర్చి దలచు నెవ్వడు?
బోధలు జేయు వారిఁ జూచి బోరునొందు
శ్రద్ధ నొకింతయు లేక నిబ్బరముగ నుండు

చెఱువులోన నీరు సాగరములేకున్న
కఱుపై పోవు త్వరలోనె నిజమన్న
యెఱుగక మనమున్నా, సిరిసంపదలన్ని
నెఱిగి నొసంగు నా కఱుణాసాగరు వరమన్నా!

Post your comments on this article